నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 06 డిసెంబర్ 2024 | పేజీలు 8

## మంత్రాలయం పీఠాధిపతులతో సీఎంను కలిసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** మంత్రాలయంలో ఉన్న శ్రీ గురు రాఘవేంద్ర సుబి దేంద్ర తీర్థులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును, నారా లోకేష్ ను వారి నివాసంలో కలిశా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డును పీఠాధిపతి ఆశీర్వదించి 50 లక్షల విరాళా చిక్కును సీఎంకు అందజేశారు. మంత్రి లోకేష్ కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుబుదేంద్ర తీర్థుల స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

### పండుగ వాతావరణంలో..

# 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**జిల్లాలో 2604 పాఠశాలలలో పేరెంట్ - టీచర్ మీటింగ్**

**బడి పిల్లల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా హాజరుకావాలి**

**జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లాలోని బడి పిల్లల తల్లి దండ్రులందరూ తప్పనిసరిగా హాజరు కావా లని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. ఈనెల 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరగనున్న సందర్భంగా గురువారం కలెక్టరే ట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనం ద్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడు తూ.. శనివారం జిల్లాలోని 2604 పాఠశాల ల్లో జరగబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను పండుగ వాతావరణంలో నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా మన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, నాణ్యతతో కూడిన చదువుల కోసం ఈ సమా వేశాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అభ్యా సన వ్యవస్థలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకో వడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఉపయోగపడుతాయన్నారు. అంతేకాకుం డా పాఠశాలల అవసరాలను తల్లిదం డ్రుల కోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు 5వ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరవుతారన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక షెడ్యూల్ ప్రకా రం వివిధ కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని పాఠశా లల్లో వివిధ కమిటీలను నియమించామ న్నారు. ప్రతి విద్యార్థి తన స్వదస్తూరితో వారి తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ.. వినూత్నంగా ఆహ్వాన పత్రికలు తయారు చేసి అందజే శారన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎస్ఎం ఎస్‌లు, మొబైల్ ద్వారా ఆయా తల్లిదండ్రు లను హాజరు కావలసిందిగా ఆహ్వానిం చారన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు జిల్లా స్థాయి, మండలస్థాయి, గ్రామస్థాయి అధికారు లు హాజరవుతారన్నారు. అలాగే తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు.
పిల్లలకు పెర్ఫార్మెన్స్ కార్డ్స్ -మిగతా 2లో

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**జాయింట్ కలెక్టర్ కార్తీక్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
జిల్లాలో శుక్రవారం నుండి జనవరి 8 వరకు ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వెల్లడిం చారు. గ్రామాలలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. భూ సమ స్యలకు సంబంధించిన అభ్యంతరాలను సదస్సులలో అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగ కుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించాలనే ఉద్దేశంతో రెవె న్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. భూ కొలతలలో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వ పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, రీ సర్వేలో తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పో యిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల వంటి వాటిపై వినతులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. సదస్సుల నిర్వహణ కోసం ప్రతి మండ లానికి ఒక నోడల్ అధికారిని కలెక్టర్ నియమించారన్నారు.
సదస్సులకు మండల తహసిల్దారులతోపాటు -మిగతా 2లో

## మౌలిక వసతులు కల్పించండి

**గిరిజన కాలనీ ప్రజలు**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి పంచాయతీ పరిధిలోని అప్పారావు తోట గిరిజన కాలనీ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని గిరి జన కుటుంబాలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజ న కుటుంబాలపై అధికారులు, అధికార పార్టీ నాయకులు చిన్నచూపు చూడొద్దన్నారు. జలదంకి పంచాయతీలోని అప్పారావు తోట గిరిజన కాలనీ ఏర్పడి దాదాపు 35 ఏళ్లయిందన్నారు. అప్పారావు తోట గిరిజన కాలనీలో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేదని, అధికారులు సంద ర్శించడం కానీ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కానీ చేయలేద ని, గిరిజనులపై ఎందుకు అంత వివక్ష చూపెడుతున్నారని గిరిజన ప్రజ లు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఇరు పార్టీల నాయకు లు గిరిజనులు అంటే ఓటు బ్యాంకుగా చూస్తున్నారని వాపోతున్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సంబంధిత అధికారులు వెంటనే గిరి జన కుటుంబాలను సందర్శించి వారికి కావాల్సిన వసతులను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

### సౌత్‌మోపూర్‌లో

## అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో గురువారం ఉదయం మోపురమ్మ గుడి దగ్గర అయ్యప్ప స్వామివారికి పాలాభిషే కం, పుష్పాభిషేకం, నెయ్యాభిషే కం, పలు రకాల అభిషేకాలు చేశారు. విగ్రహదాతలుగా విఘ్నే శ్వరస్వామి విగ్రహం వంగిపూడి వెంకటరమణయ్య, అయ్యప్పస్వా మి విగ్రహం దండు శేషయ్య, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహం సౌత్‌మోపూర్ అయ్యప్ప స్వాముల కమిటీ, అభిషేకాల అయ్యప్పస్వామి విగ్రహం కండే సతీష్ విగ్రహ దాత లతో వ్యవహరించారు. రాత్రి సౌత్‌మోపూర్ శివాలయం నుండి వైభవం గా అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాల ధరించిన అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తు లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## వైసీపీ బలోపేతమే లక్ష్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డైకాస్ రోడ్డు క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం పలు విషయాలను చర్చించుకున్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నట్టు తెలిసింది.

# పరిశ్రమల అభివృద్ధికై సమగ్ర వివరాలను నమోదు చేయండి

## అదనపు కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రణాళికలను రూపొందించేందుకు సమగ్ర వివరాలను నమోదు చేయాలని, ఎంఎస్ఎంఈ మొబైల్ యాప్ ద్వారా పరిశ్రమల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సచివాలయం కార్యదర్శులకు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) సర్వే నిర్వహణకు రూపొందించిన మొబైల్ యాప్ విధానం గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ శిక్షణను సచివాలయ మహిళా పోలీసు, వెల్ఫేర్ కార్యదర్శులు, మెప్మా విభాగం సిబ్బందికి స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అన్ని విభాగాల పరిశ్రమల నిర్వహణలో మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలు మొదటి రెండు స్థానాల్లో నిలవగా, ఆంధ్రప్రదేశ్ మాత్రం 13వ స్థానంలో ఉందని వివరించారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించేందుకు, పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు కల్పించేందుకు సమగ్రమైన విధివిధానాలను రూపొందించేలా సర్వేలో వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలు, స్టాండ్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, విశ్వకర్మ యోజన, ముద్రా పథకం, పీఎంఎఫ్ఎంఈ తదితర పథకాలను అర్హులందరికీ అందించేందుకు సర్వే వివరాల సమాచారం ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా నిర్దేశిత సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని పరిశ్రమలను గుర్తించి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో నగర పాలకసంస్థ టీపీఆర్ఓ బాలకృష్ణ, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఐపీఓ శామ్యూల్, మెప్మా విభాగం సీఎంఎం సీఓలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు స్వస్తి పలకాలి

**15న మాలల మహా గర్జన**
**మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవిప్రసాద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు ఇచ్చిన హామీలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు స్వస్తి పలకాలని, ప్రజాస్వామ్యబద్ధంగా కులగణన వెంటనే చేపట్టాలని అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక పుర మందిరంలో వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదమ్ముల్లాగా కలిసి ఉన్న మాల మాదిగలను వేరు చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కంకణం కట్టుకున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. 59 కులాలను ఏకం చేస్తూ షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ)ను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అయితే రాజకీయ స్వార్థం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను, మాదిగలను విభజించి పాలించేందుకు ఎస్సీ వర్గీకరణ విషయాన్ని తెర మీదకి తీసుకు రావడం జరిగిందని ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ఎస్సీ వర్గీకరణ అమలు నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మాలలు తగిన గుణపాఠం చెప్పడం తప్పదని హెచ్చరించారు. జేఏసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబల్లి అశోక్ బాబు మాట్లాడుతూ.. పెరిగిన ఎస్సీ జనాభా దామాస ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య, దళిత మహాసేన జిల్లా అధ్యక్షులు ఆరవ రాయప్ప, సీనియర్ దళిత నాయకులు దళిత బాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య, ఆదివాసి హక్కుల పోరాట సమితి కన్వీనర్ జువిగుంట బాబు, మాల ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి నెల్లిపూడి సుబ్రహ్మ ణ్యం, మాజీ డీవీఎంసీ సభ్యులు కొప్పాల రఘు, మాల విద్యార్థి సంఘాల నాయకులు కూరపాటి గోపాల్, మాల సంఘాల ప్రతినిధులు పల్లం వెంకయ్య, గోడ రమణయ్య, నేలపాటి రఘురా మయ్య, కొపోల్లు రఘు దాసరి సుందరం, మీసూరు మాధవ్, అరుణ కృపాకర్, ఇంగిలాల మదన మిశ్రా, విద్యార్థి సంఘ నేత గోపాల్, పైడి రవి తదితరులు పాల్గొన్నారు.




# వీఆర్ కాలేజీలో బీఈడీని పునఃప్రారంభించండి

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంపీ వేమిరెడ్డి వినతి
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే బీఎడ్‌కు అనుమతులు మంజూరు చేయండి
- ఎంపీ వినతికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి
- బీఈడీ పునః ప్రారంభించేందుకు కృషి చేస్తామని వెల్లడి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రతిష్టాత్మకమైన నెల్లూరులోని వీఆర్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బీఈడీని పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి విన్నవిం చారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయన్ను కలిసిన ఎంపీ.. ఇందుకు సంబంధించి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం దీనిపై సుదీర్ఘంగా కేంద్ర మంత్రికి వివరించారు. ఈ విద్యా సంస్థను 2018లో భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, వీఆర్ నిర్వహణ కమిటీ స్థానంలో జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ప్రత్యేక అధికారిగా నియమించబడ్డారన్నారు. నిర్వహణలో మార్పులు, కరోనా కారణంగా 2022-23 విద్యా సంవత్సరానికి రీజనల్ డైరెక్టర్, ఎస్ఆర్సీ, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ జారీ చేసిన షోకాజ్ నోటీసులకు స్పందించలేకపోయారన్నారు. దాంతో బీఈడీ అడ్మిషన్లకు అనుమతులు ఇవ్వలేదన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సదరు అనుమతులు ఇచ్చేలా ఎస్ఆర్సి నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ అధికారులకు అవసరమైన సూచనలను జారీ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 2024-25 నుంచి బీఈడీ కోర్సు ప్రారంభం అయితే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. స్పందించిన కేంద్ర మంత్రి తప్పకుండా చర్యలు తీసుకుని బీఈడీ ప్రారంభమయ్యేలా చూస్తామని స్పష్టం చేశారు.

### పండుగ వాతావరణంలో..

# 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

*(మొదటి పేజీ తరువాయి)*

అందజేస్తామన్నారు. అదేవిధంగా గుర్తించిన 42 పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించి హెల్త్ కార్డ్స్ అందజేస్తామన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పూర్తయినందున వారి ఆధ్వర్యంలోనే చర్చలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా జరుగుతున్న ఈ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలని, మీ పిల్లల కోసం ఒకరోజు కేటాయించాలని కోరారు. ప్రతిరోజు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆరోజు వారి తల్లిదండ్రులు కూడా అందిస్తామని, అందరితో సహపంక్తి భోజనాలతో సమావేశాలు ముగుస్తాయన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించే ఈ సమావేశాలకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో వివిధ శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమ నిర్వహణ కోసం 48 లక్షలు కేటాయించామన్నారు. ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామన్నారు.

### రాబోయే 2 రోజులు ప్రజలెవరూ పెన్నానదిలోకి వెళ్ళవద్దు

సోమశిల ప్రాజెక్టు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదన్నారు. అయితే పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే 48 గంటల వరకు పెన్నా పరిసర ప్రాంతాల ప్రజలు నదిలోకి దిగవద్దని సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, పైనుండి వచ్చే ఇన్‌ఫ్లోలపై ఆధారపడి నీటి విడుదల ఉంటుందన్నారు. ఇటీవల వర్షాలకు జిల్లాలో సుమారుగా రెండు వేల ఎకరాల్లో నీళ్లు నిలిచాయని, వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు. నీరు పోయిన తరువాత నష్టం అంచనాలు తెలుస్తాయన్నారు. నార్లు పోసి నష్టపోతే విత్తనాలు ఇస్తామన్నారు. సమావేశంలో డీఈఓ బాలాజీరావు పాల్గొన్నారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు

*(మొదటి పేజీ తరువాయి)*

భూముల విషయానికి సంబంధించిన రెవెన్యూ డీటీలు, ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, వక్ఫ్, అటవీ అధికారులు హాజరవుతారన్నారు. భూములకు సంబంధించిన అన్ని రికార్డులతో రెవెన్యూ బృందాలు హాజరు కావాలని జేసీ తెలిపారు. రీ సర్వేలో వచ్చిన ఫిర్యాదులు నిబంధనల ప్రకారం గ్రామ పెద్దలు, సర్పంచ్‌ల సమక్షంలో వివరించి పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులు గ్రామాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. రైతులు, ప్రజల నుండి అందిన పిటిషన్లను పీజీఆర్ఎస్‌లో నమోదు చేస్తారని పరిష్కరించగలిగిన అక్కడికక్కడే పరిష్కరించడంతోపాటు మిగిలినవి ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యు సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

### నేటి నుండి రెవెన్యూ సదస్సులు..

# సద్వినియోగం చేసుకోండి



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలంలోని గ్రామాల్లో 6 తేదీ నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ఈనెల 6 తేదీ నుంచి 2025 జనవరి 2వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. ఈనెల 6వ తేదీ నాయుడుపాలెం, 7వ తేది నార్త్ రాజుపాలెం, 10వ తేదీ మానేగుంట పాడు, ఆలూరుపాడు, 13వ తేదీ వెంకన్నపురం దామేగుంట, 17వ తేదీ గండవరం గొట్లపాలెం, 19వ తేదీ బసవాయిపాలెం, గుండాలమ్మపాలెం, 20వ తేదీ రామన్నపాలెం, 24వ తేదీ కొత్త వంగల్లు, 26వ తేదీ తలమంచి, 28వ తేదీ బొడ్డువారిపాలెం, 31వ తేదీ ఎల్లాయపాలెం, 2వ తేదీ కొడవలూరు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో రెవిన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. వచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి కోరారు.

# చినుకు పడితే చిత్తడి

## ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చినుకు పడితే రహదారి చిత్తడితో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా జిల్లాలో వర్షం కురుస్తుండడంతో గ్రామంలోని రహదారులు బురదమయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు జారి కింద పడుతున్నారు. గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు తీవ్రంగా నిర్లక్ష్యం చేయడంతో గ్రామంలో రహదారులు గుంతలమయంతో అటు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతులు ముఖ్యంగా సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో స్థానిక యువ నాయకులు విద్యావంతుడు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల్లో భాగంగా మొదటి విడతగా గ్రామంలో సుమారు 11లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో గ్రామంలోని అంతర్గత రహదారులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తూ అలాగే నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు తనదైన శైలిలో ఎన్నారై పారిశ్రామికవేత్తలను నియోజకవర్గంలో ఉన్నటువంటి అవకాశాలను తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో గ్రామాల్లో అన్ని రంగాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ రీజనల్ పాలిటెక్ బెస్ట్ ప్రారంభం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రుద్రకోటలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల రీజనల్ పాలిటెక్ పేస్ట్‌ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు పాలిటెక్నిక్ కోర్స్ విద్యార్థుల ఎంపిక సరైన నిర్ణయమని వారు తెలిపారు. ఎమ్మెల్యే కావ్యకు అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన టెక్నికల్ టెక్నికల్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు సూచనలు చేశారు. ఈ బెస్ట్‌లో నెల్లూరు రీసన్‌లోని ఎనిమిది కాలేజీల నుండి మొత్తం 166మంది విద్యార్థులు, 12మంది గైడ్స్, పాల్గొనగా 56 ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ టెస్ట్‌ను ప్రారంభించడానికి రావడానికి నాకు చాలా ఆనందంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ సహకారంతో ఈ కాలేజీని ఇక్కడ నిర్మించడానికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరంగా మంచి విజ్ఞానాన్ని సంపాదించుకొని దేశాన్ని సాంకేతిక రంగంలో ముందు వరుసలో నిలిపి ప్రపంచంలోని భారతదేశాన్ని అగ్రమంగా అగ్రగ్రామంగా నిలిపి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మంచి మిత్రుని ఎన్నుకోవాలని చీకటిలోనే కాంతిని, నష్టాల్లోనే లాభాన్ని, కష్టాల్లోనే సుఖాన్ని, అవమానాల్లోనే సన్మానాన్ని, ఓటమిలోనే గెలుపుని, సాధించాలన్నారు. రాబోవు తరాల్లో కావలి నియోజకవర్గానికి అనేక భారీ పరిశ్రమను తీసుకువచ్చి కావలి ఆంధ్రప్రదేశ్లో కారిడార్గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి నిర్మల్ కుమార్ ప్రియా కళాశాల ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్ ప్రియ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కళాశాల, సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం మహిళా సంఘాలకు శిక్షణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, పోలేరమ్మతల్లి మహిళా సంఘం, తిరుమలేశ్ స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో గురువారం కృష్ణపట్నం మహిళా సంఘాలకు పచ్చళ్ళు తయారీ పట్ల శిక్షణ కల్పించారు. అంతేకాకుండా మసాలా ప్యాకేజింగ్, మార్కెటింగ్ శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. శిక్షణ మహిళలకు తయారీ మార్కెటింగ్ నైపుణ్యాలను అందించడంపై దృష్టి సారించడంతోపాటు, ఆర్థిక స్వావలంబనకు కృషి చేయడం జరిగింది. శిక్షణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో ఆర్థిక అవకాశాలను అన్వేషించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు శిక్షణ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటుజీవితాల్లో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయ పడినారు. మహిళా సాధికారతను ప్రోత్సహించడంలో అదానీ ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ వేణుగోపాల్ అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ హెడ్ కళ్యాణ్ కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ వెంకటేశ్ కేపీఎఫ్‌సీఎల్ ట్రెజరర్ షేక్ షఫీ చలివేంద్రం వార్డు సభ్యులు వెంకటేష్, పెద్దకాపు వెంకట రమణయ్య, డాక్టర్ సిహెచ్ రమేష్ బాబు, అదానీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మురళి, షేక్ షాహుల్ హమీద్, టీ.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం కట్టుబడిపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తిరువాయిపాటి శ్రీనివాసులు(35) సంవత్సరాలు కలిగిన వ్యక్తి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే. అయితే శ్రీనివాసులును చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీనివాసులు గురువారం ఉదయం మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## శ్రీనివాసులు చిత్రపటానికి నివాళి : ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు పంచాయతీకి చెందిన యన్నాబత్తిన వెంకటేశ్వర్లు బావ వంటేరు శ్రీనివాసులు వర్ధంతి ముంగమూరులోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, సుధీర్, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తిరివీధి ప్రసాద్, డాకా శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రక్షణ చట్టాలు తీసుకురావాలి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు రక్షణ చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులు సిహెచ్‌వి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతంలోని కొత్తపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడు ఏ.జాష్ అహ్మద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ అదే విధంగా జరిగిన సంఘటనపై నిరసన చూపుతూ గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు బి.కోటేశ్వరరావు, సాయి శ్రీధర్, రాంబాబు, గురవయ్య, నాగేశ్వరరావు, ఎన్‌వి కృష్ణయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

**ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో.. దాని వల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.**

**స్వామి వివేకానంద**

**ప్రకటన**

CH. ధనమ్మ అను నేను ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:

నా భర్త గారైన CH వెంకటరమణయ్య గారు 4.6.2024 తేదీన స్వర్గస్తులైనారు. ఆయన జీవించి ఉన్నప్పుడు 33,70,000 రూపాయలు, రాపూరు శాఖ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు, 06.01.2023 తేదీన 000000 91162484874, (FD receipt number 659523 C/APGB) నంబర్‌తో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఉన్నారు. సదరు ఫిక్స్‌డ్ డిపాజిట్లో నా పేరు నామినేగా చేర్చి ఉన్నారు. నా భర్త గారు చనిపోయిన తర్వాత ఒరిజినల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదు కనిపించుటలేదు. ఇంటిలో ఉన్న బీరువాలో మొదలగు అన్ని ప్రదేశాలలో దానికోసం వెతికాము కానీ, ఒరిజినల్ రసీదు ఎక్కడా కనిపించలేదు. దానికి సంబంధించిన జిరాక్స్ కాపీ మాత్రమే నా దగ్గర ఉంది. కావున మీకు ఎవరికైనా ఒరిజినల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదు కనిపించిన ఎడల నాకు కానీ, లేదా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, రాపూరు శాఖ వారికి గాని అందజేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

ఇట్లు: CH. ధనమ్మ
C/I CH. వెంకటరమణయ్య
BC కాలనీ, ఇంటి నెంబరు :148, సిద్దవరం గ్రామం, రాపూర్ మండలం, నెల్లూరు జిల్లా.
Cell: +916300801029

# చంద్రబాబు పాలనలో ప్రగతి వైపు రాష్ట్రం పరుగులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి వైపు పరుగులు తీస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక చెంచురామయ్య అతిథిగృహంలో ఆయన విలేఖరులతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే పరిశ్రమల ఏర్పాటుకు రూ.4.87లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇతర రాష్ట్రాల వారు కూడా మన రాష్ట్రానికి ఉపాధి కోసం వచ్చే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. జనవరి నుంచి రూ.15,500 కోట్లతో రాష్ట్ర రాజధాని అమరావతి పనులు ప్రారంభమవుతాయన్నారు. రోడ్ల నిర్మాణానికి కిలోమీటర్కు రూ.85లక్షల చొప్పున నిధులు విడుదల చేయనున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేసి వలసల నివారణకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చర్యలు తీసుకొంటున్నారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడిపి నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, సందానీ, ఉప్పుటూరి పెదవెంకటయ్య, మస్తాన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేజర్లలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను భవిత కేంద్రం గురువారం వారం చేజర్ల నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేజర్ల మండల విద్యాశాఖ అధికారులు మస్తానయ్య, హెచ్‌ఎం హైమవతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. వారికి బహుమతులను అందించారు. విద్యార్థులకు పళ్ళు, రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. భవిత సెంటర్ నుండి పిల్లలకు రంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధికారులు, పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య మాట్లాడుతూ.. దివ్యాంగులైన పిల్లలు అనేక విధాలుగా రాణిస్తున్నారని మీకు కూడా అటువంటి అవకాశాలు ఉన్నాయని అందరూ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. హెచ్‌ఎం హైమవతి మాట్లాడుతూ.. దివ్యాంగులకు చక్కని విద్య భవితా సెంటర్లో దొరుకుతుందని వారం వారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్నారని ఈ అవకాశాలను కూడా ఉపయోగించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ కాలేజీ లెక్చరర్లు సందాని, స్థానికులు ఒంటెరు సుధీర్ కుమార్ రెడ్డి, అధికారులకు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్ ప్రమీల

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల వ్యాప్తంగా డిసెంబర్ 6 నుండి 28వ తేదీ వరకు జరుగు గ్రామ రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జలదంకి మండల తహసిల్దార్ ప్రమీల తెలియజేశారు. గురువారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సదస్సుల నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రమీల మాట్లాడుతూ.. భూముల సమస్యలు ఉన్న రైతులు గ్రామంలో సభ జరిగే రోజు అర్జీలు సమర్పించి తమ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. 6వ తేదీన అన్నవరం గ్రామంలోని సచివాలయం నందు 7వ తేదీన బ్రాహ్మణక్రాక 1, కమ్మవారిపాలెం నందు, 10వ తేదీన బ్రాహ్మణక్రాక 2 నందు, 11వ తేదీన చామదల, 12వ తేదీన చినక్రాక వేములపాడు నందు, 13వ తేదీన చోడవరం, 17వ తేదీన గట్టుపల్లి, 18వ తేదీన జలదంకి, 19వ తేదీన జలదంకి 2, లింగరాజు అగ్రహారం, 20వ తేదీన జమ్మలపాలెం, 21వ తేదీన సోమవరపాడు, 26వ తేదీన కృష్ణాపాడు, 27వ తేదీన కోదండరామపురం, 28వ తేదీన కేశవరం నందు ఈ రెవెన్యూ సదస్సులు జరుగుతాయని మండల ప్రజలందరూ గ్రామ సభకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆమె కోరారు.






## ఆటపాటలతో విద్యాబోధన చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తే వారిని ఆకర్షిస్తుందని ఎంఈఓలు మస్తానవలి, శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని దుర్గంపల్లి, స్థానిక ఎస్సీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. త్వరలో జరగనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సిద్ధంగా ఉం దాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నెల్లూరు పరిధిలోని నారాయణ రెడ్డి పేట సెక్టార్‌లోని జాకీర్ హుస్సేన్ నగర్ 3 అండ్ 4 మెరజ్ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనాసుజన్, సీడీపీఓ కే.లక్ష్మీదేవి హాజరయ్యారు. 3 నుంచి 6 సంవత్సరాలు పిల్లలకు అంగన్వాడీలో నిర్వహించే విద్యా కార్యక్రమాల గురించి, ఆట పాటల ద్వారా అందించే విద్యా కార్యక్రమాల గురించి తల్లులకు తెలియజేశారు. అలాగే ప్రతి నెలా 10వ తేదీ లోపల 0– 5 సంవత్సరాల పిల్లల ఎత్తులు బరువులు కరెక్ట్‌గా మెస్సురే చేసి పిల్లలు ఏ స్టేజ్‌లో ఉన్నారో తల్లులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే ప్రతి నెల ప్రభుత్వం అందించే సరుకులను గర్భవతులకు బాలింతలకు సకాలంలో అందించి ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. వీరి వెంట సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ రాజ్యం ఉన్నారు.

## నేటి నుండి రెవిన్యూ సదస్సులు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భూ సమస్యలపై బాధితులు కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో 'మీ భూమి – మీ హక్కు' పేరుతో రెవిన్యూ సదస్సుల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామ స్థాయిలో భూ సమస్యను పరిష్కరించేందుకు రెవిన్యూ, అటవీ, దేవాదాయ, వక్ఫ్ శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుంది. భూ సమస్య దరఖాస్తులను పరిశీలించి 2019కి ముందున్న భూమి రికార్డులకు ప్రస్తుత స్థితికి బేరీజు వేసి పరిశీలిస్తారు. అడంగల్, 1బి రిజిస్టర్ 22 (ఏ) జాబితాలను అందుబాటులో ఉంచుతారు. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైండ్, చుక్కల భూముల పరాధీనం వంటి సమస్యలపై వినతులు తీసుకొని పరిష్కారం చూపుతారు. గతంలోని పాసు పుస్తకాలను రద్దుచేసి ప్రభుత్వ రాజ్యముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ఇస్తారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు


**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని గ్రామాల్లోశుక్రవారం నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డిసెంబర్ 6 తేదీ నుంచి 2025 జనవరి 6వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో రెవిన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. వచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 6వ తేదీన అనుమ సముద్రంపేట డిసెంబరు 7 తేదీన అనుమసముద్రం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 9వ తేదీన కాకర్లపాడు, 10 తేదీన గుంపర్లపాడు, 11వ తేదీన కావలి ఎడవల్లి, 12వ తేదీన కొండమీద కొండూరు, 13వ తేదీన కుప్పురుపాడు, 16వ తేదీన శ్రీ కొలను, 17వ తేదీన చిరమణ, 18వ తేదీన పెద్దబ్బీపురం, 19వ తేదీన గుడిపాడు, 20వ తేదీన పొనుగోడు, 21న రాజవోలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. అలాగే 23వ తేదీన దూబగుంట 26వ తేదీన చౌట భీమవరం, 27వ తేదీన జువ్వలగుంటపల్లి, 28వ తేదీన అక్కరాబాదు, 30వ తేదీన హసనాపురం, 31వ తేదీన చందలూరుపాడు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 2025 జనవరి 2వ తేదీన కూనలమ్మపాడు, 3వ తేదీన వేల్పులగుంట, 4వ తేదీన జమ్మవరం, 6వ తేదీన పందిపాడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. కావున ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

# ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ ప్రాజెక్ట్‌గా గుర్తింపు లభించింది. ఈ విషయాన్ని ప్రాజెక్టు సీఈఓ రాఘవ్ త్రివేది తెలిపారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'గ్రేట్ ప్లేస్ టు వర్క్‌గా గుర్తింపు రావడం జరిగింది. పని ప్రాంతంలో అనుకూలత, ఉద్యోగస్తుల సంక్షేమాభివృద్ధి, వాతావరణం, వేతనాలు, ఆరోగ్య భద్రత, పర్యావరణం, యాజమాన్యంతో అవినాభావ సంబంధాలు ఉండడం ఇలాంటి అంశాలపై గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్వే సంస్థ ఆన్ లైన్ ద్వారా సర్వే నిర్వహించగా ఉద్యోగస్తులు అన్ని అంశాల్లో అనుకూలత వ్యక్తం చేస్తూ సమాధానం చెప్పారు. దీంతో ప్రాజెక్టుకు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపును కలిగించారు. అనంతరం ప్రాజెక్టు సీఈఓ మాట్లాడారు. పని చేయడానికి గొప్ప ప్రదేశంగా గుర్తించబడినందుకు గర్వపడుతున్నామని తెలిపారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది వర్క్‌ప్లేస్ కల్చర్‌పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండిప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారని ఆయన పేర్కొన్నారు. గొప్ప పని ప్రదేశాన్ని నిర్వచించడానికి క్షేత్రస్థాయిలో విశ్లేషణలు చేసినట్టు పేర్కొన్నారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ అనేది ఉద్యోగుల అభిప్రాయంతో ఉంటుందన్నారు. దీంట్లో ఉద్యోగస్తులు సంతోషాన్ని చూపారు.

# వి సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ప్రశంసా పత్రం




**కావలి, మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువ కేంద్ర, సెట్నల్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ వాలంటీర్స్ డే సందర్భంగా మీసేవా ఫౌండేషన్‌కు బెస్ట్ వాలంటీర్ 2023-24 గురువారం అందించారు. వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.విన య్‌కుమార్ ఎన్నో రక్త ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహించి అనేక మంది యువకులకు రక్తదానం చేయడం వలన మనం ఇంకొకరికి ఏ విధంగా ప్రాణ బిక్ష పెట్టగలం మోటివేట్ చేసి వారు రక్తదానాన్ని చేసేందుకు తను ఎంతగానో కృషి చేయడం అభినందనీయమని, తను చేసిన ఈ మంచి కార్యక్రమాన్ని గుర్తించి, సెప్టల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రశంస పత్రాన్ని ఇవ్వడం, అలాగే వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈఅవార్డు రావడం నాకెంతో సంతోషంగా ఉందని, ఇంకా ఎక్కువమంది రక్తదాతను మోటివేట్ చేసేందుకు బాధ్యత పెంచిందని, అలాగే రక్తదానం చేసిన యువకునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేయండి మరొకరి ప్రాణాల్ని కాపాడండి అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరిగింది.

# అయ్యప్ప గుడిలో మండల పూజలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు గురువారం ఘనంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ, శ్రీవేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీవేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజలకు కొండ అశోక వర్ధన్ రెడ్డి రజనీ దంపతులు మధ్యాహ్నం అన్నదానం ఉభయ కర్తలుగా గునపాటి పద్మనాభ రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అనిత దంపతులు, చంద్రయ్య కమలమ్మ దంపతులు, దొడ్ల శేషారెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య,



కత్తి మోహన్‌రావు, గడ్డం విజయకుమార్, పావలా ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డిసెంబర్ 7, 8 తేదీలలో ఇందుకూరుపేటలో జరుగు సీపీఎం నెల్లూరు జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో గడచిన మూడు సంవత్సరాలలో జరిగిన పోరాటాలను సమీక్షించుకొని, రానున్న కాలంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేయనున్నామని పేర్కొన్నారు. ఇందుకూరుపేటలో జరుగు ఈ నెల 7వ తేది జరుగు ప్రదర్శన, బహిరంగ సభల్లో కార్మికులు, కర్షకులు, ప్రజలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మోహన్ రావు, మాదాల, వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, తుళ్లూరు గోపాల్, ఎం.వెంకమ్మ రాజు, టీవీవీ ప్రసాద్, జి.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుని కోసం గాలింపు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** హత్య కేసులో నిందితుడైన మస్తాన్ కోసం ప్రత్యేక బృందాలచే గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కావలి మార్గంలో మస్తాన్ తన భార్య ఇందిరను కత్తితో పొడిచి హత్య చేసిన ప్రదేశాన్ని పరిశీలించడంతోపాటు ఇరువురి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేఖరలతో మాట్లాడుతూ.. సీఐ, ఎస్ఐలు బృందాలుగా ఏర్పడి నిందితుడి మస్తాన్ కోసం బంధువులు, స్నేహితుల నివాసాలతోపాటు ఇతర ప్రదేశాల్లో ముమ్మర గాలింపు చేస్తున్నామన్నారు. అనంతరం సంబంధిత రికార్డుల కోసం తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సీఐ ఎన్.వెంకట్రావు, ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఏ.శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవనానికి మట్టి మూలాధారం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మనిషి జీవనానికి మట్టి మూలాధారమని, ఆరోగ్యవంతైన నేల ఉన్నప్పుడే ప్రపంచ వ్యాప్తంగా జనాభాను పోషించడానికి కావల్సిన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేల సంరక్షణ-పర్యవేక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేలపై పొర దెబ్బతింటుందని, ఇది ఆహార భద్రతపై ప్రమాదఘం టికలు మోగిస్తుందన్నారు. నేల మనకు స్వచ్ఛమైన నీటిని, జీవవైవిద్యాన్ని అందిస్తుందని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య, గోపికృష్ణ సునీత, రమేష్ దుర్గాప్రసాద్. కిషన్ తేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేలిన కుక్కర్..



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని కరీమావీధిలోని ఓ నివాసం లో గురువారం వంట చేసు న్న సమయంలో ఒక్కసారి గా కుక్కర్ పేలింది. కుక్కర్లో పప్పు ఉడికిస్తూ ఆ మహిళ ఇతర పని చేసుకుంటుండగా ఒక్కసారిగా కుక్కర్ భారీశబ్దంతో పేలిపోయింది. కుక్కర్ ధాటికి స్టౌవ్ సైతం దెబ్బతింది. ఈ ప్రమాదంలో మహిళకు ఏలాంటి గాయాలు కాలేదు.

# నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో శుక్రవారం నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ శివకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. డిసెంబర్ 6వ తేదీ నుంచి 2025 జనవరి 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో రెవిన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. వచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు: తహసీల్దార్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఐవి ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు.రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌ను విడుదల చేసి భూ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపిన తహసిల్దార్ ప్రసాద్ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## చంద్రబాబు నాయుడుతో రెడ్డివారి గురవారెడ్డి భేటీ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురవారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ నాయకులుపై ఉన్న అక్రమ కేసులు కార్యకర్తలకు రావలసిన పెండింగ్ బిల్లుల అంశాలపై సమగ్ర నివేదిక అందజేయడం జరిగింది. తంబళ్లపల్లి నియోజకవర్గం పరిస్థితులను వివరించడం జరిగింది. ప్రతిపక్షంలో ఐదు సంవత్సరాలు పాటు కష్టపడ్డా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



## రాష్ట్ర స్థాయి త్రో బాల్‌కు ఐదుగురు విద్యార్థులు

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం మండలంలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి త్రో బాల్ క్రీడా పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం అభినంద నీయమని ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికనిమిత్తం జరిగిన పోటీలల్లో టి.సదుమూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిత్యశ్రీ, అనూష, దివ్య, శ్రీనివాసులు, బబ్లులు అండర్17 విభాగంలో త్రో బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పద్మనాభరాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.



## భూసార పరీక్ష ద్వారానే ఎరువులు వాడాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతులు భూసార పరీక్షలు జరిపించుకొని ఎరువుల వాడకాన్ని కొనసాగించాలని జిల్లా డిఆర్‌సి ఏడిఏ నాగపద్మిని, డిఆర్సి ఏవో లక్ష్మీ ప్రసన్నలు సూచించారు. గురువారం ప్రపంచ నేల దినోత్సవం నుపురస్కరించుకొని మండలంలోని తిరుమలయ్య పల్లి, కొమరగుంట, ఆళ్ళమడుగు సచివాలయం పరిధిలోని రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు జరిపించుకోవాలన్నారు. 2024 ఖరీఫ్ సీజన్ నందు తీసిన మట్టి నమూనా పరీక్షా ఫలితాలను రైతులకు అందజేశారు. రైతులు విచక్షణారహితంగా ఎరువుల వాడకాన్ని వినియోగించరాదని, ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యం కాపాడాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల వ్యవసాయ అధికారి వనిత, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## అన్యమత గుర్తు, పేరు కలిగిన వస్తువును విక్రయించిన దుకాణం తాత్కాలికంగా సీజ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కి చెందిన శ్రీధర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇవాళ ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సిఆర్‌ఓ కార్యాలయంకు ఎదురుగా ఉన్న ఎస్ఎన్‌సి షెడ్‌లో షాప్ నెంబర్ మూడులో తమ పిల్లవాడు కోసం ఒక స్టీల్ కడియంను కొనుగోలు చేశాడు. అయితే రూంకి వచ్చి చూస్తే ఆ స్టీల్ కడియం మీద అన్యమత పేరు, గుర్తు కలిగి ఉండడం చూసి భక్తుడు షాక్ గురయ్యాడు. పవిత్ర క్షేత్రంలో అన్యమతానికి చెందిన వస్తువులు విక్రయంపై ఆందోళన చెందిన సదురు భక్తుడు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వద్దకు వచ్చి ఆయన దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. వెంటనే సంభందిత అధికారులను దుకాణం వద్దకు వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. దీంతో దుకాణం వద్దకు భక్తుడితో సహా వెళ్లిన టిటిడి ఎస్టేట్, టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు షాప్‌ను తాత్కాలికంగా మూసివేసి విచారణకు ఆదేశించారు.



## సచివాలయం తనిఖీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:**

మండలంలోని లింగాపురం గ్రామ సచివాలయాన్ని పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. సిబ్బందికి సమయపాలన పాటించాలని, ప్రభుత్వం ఆదేశించిన మేరకు అన్ని సర్వేలు పూర్తి చేయాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.



# ఏనుగుల కట్టడికి విద్యార్థినీ వినూత్న ఆలోచన

### విద్యార్థినిని అభినందించిందిన ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పడమటి ప్రాంతంలో ఏనుగుల దాడులతో పంట,ప్రాణనష్టాన్ని ఓచిన్న పరికరం ఏర్పాటుతో నివారించేందుకు వీలుంటుందని ఓ విద్యార్థిని వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. పలమనేరు మున్సిపల్‌పరిధిలోని గొబ్బిళ్ళ కోటూరు గ్రామానికి చెందిన నాగరాజు, సుధాల కుమార్తె రజిని ఈ ప్రయోగాత్మక పరికరం యొక్క పనితీరుపై పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని గురువారం కలసి వివరించారు. వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ట్రిపుల్‌ఈ చదువుతున్న రజినికి ఈ ప్రాంతంలో నిరంతరం జరుగుతున్న ఏనుగుల దాడులను ఎందుకు అరికట్టలేమనే ఆలోచన మొదలైంది. దీంతో ఏనుగులు ఎక్కువ భయందోళన చెందే అంశాలపై దృష్టి సాధించింది. ఆ దిశగా ఓ వినూత్న పరికరం ఏర్పాటుతో ప్రయోజనం ఉంటుందని ప్రాజెక్టును రూపొందించి మ్మెల్యేకు వివరించింది. ప్రధానంగా ఏనుగులు తేనేటీగలు, అగ్గితో పాటు క్రూరమృగాలైన పులి, సింహం లాంటి శబ్దాలకు భయపడుతాయన్న విషయం గ్రహించి లేజర్ ట్రిపుల్ టెక్నిక్ (త్రీడి బొమ్మల ప్రదర్శన) ప్రయోగం ద్వారా ఏనుగులను దారి మళ్ళించేందుకు వీలుంటుందని ఆ విద్యార్థినీ వివరించింది. అతి తక్కువ ఖర్చుతో కెమెరాలాంటి పరికరాన్ని రైతులు తమ పోలాలల్లో ఏర్పాటు చేసుకుంటే ఏనుగుల దాడులను దాదాపుగా నివారించేందుకు వీలుంటుంది. ఈ పరికరం ఏర్పాటుతో తేనెటీగలు, క్రూరమృగాలు తిరుగుతున్న శబ్దాలతో కూడిన దృశ్యాలు ఏనుగులకు కనిపించడం జరుగుతుంది. మరోవైపు ఆ పరికరం రైతుల సెల్‌ఫోన్‌లకు అనుసంధానం చేయడం ద్వారా అందులోని ప్రత్యేక సెన్సార్లు ఏనుగులు పొలాల్లోకి ప్రవేశించగానే మెసేజ్ అలెర్ట్ సైతం వచ్చే వీలుంటుంది. కాబట్టి దీనిని అమలు చేస్తే పంట, ప్రాణ నష్టాలను అరికట్టేందుకు వీలుంటుందని ఆ విద్యార్థిని ఎమ్మెల్యే వివరించింది. దీంతో ఆ విద్యార్థినిని ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అభినందించి, ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా విద్యార్థి ఆలోచనను డిఎఫ్ఓ భవానికి వివరించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆచరణ చేసేందుకు వీలుంటే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యారినీతో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, పలమనేరు ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.





## ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తామని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం రామకుప్పం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తాగునీటి ట్యాంక్ మరమ్మతుల పనులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో గోకులం షెడ్లను కేటాయించడం జరిగిందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు. ప్రజలకు ఏ కార్యక్రమం చేపడితే మంచి జరుగుతుందో వాటిని నాయకులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని శాఖలతో పాటు నా శాఖను దోచేశారు

### శాప్ చైర్మన్ రవి నాయుడు మండి పాటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా.. నా శాఖ శాప్‌ను కూడా "ఆడుదాం ఆంధ్ర" లాంటి క్రీడా కార్యక్రమాల ముసుగులో ఏపీలో అన్ని శాఖలను దోచేసి,నేడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ ఫీజు రియంబర్స్మెంట్, విద్యుత్తు చార్జీల పెంపుపై కూటమి ప్రభుత్వంపై పోరుబాట పడతానని బుధవారం జగన్ మీడియా ముందు మాట్లాడిన అసత్యపు మాటలను ప్రశ్నిస్తూ తెలుగు యువత నేత, శాప్ చైర్మన్ రవి నాయుడు విద్యార్థి నాయకులతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు.




తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా ముందు రవి మాట్లాడుతూ ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఏ సీఎం దోచు కోనంతగా రాష్ట్రాన్ని జగన్ దోచేశారని ఆరోపణలు చేశారు. వైకాపా పాలనలో కరోనా సమయంలో ఆన్లైన్ పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చిన విద్యాసంస్థలకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం జగమెరిగిన సత్యమని జగన్ పై నిప్పులు చెరిగారు.ఫ్యాన్ పార్టీ పాలనలో విద్యా దీవెన,వసతి దీవెన,స్కాలర్షిప్లు లాంటి వాటిని జగన్ నీరుగార్చారని, దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పి జగన్ పోరుబాట పట్టాలని సాప్ చైర్మన్ రవినాయుడు సవాల్ విసిరారు.

# మూఢనమ్మకాలపై జేవీవీ అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** బాలాజీ జూనియర్ కాలేజిలో విద్యార్థినీ, విద్యార్థులకు మూఢనమ్మకాలపై పరీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. గురువారం ఉదయం ఆర్ఆర్ జనరల్ మర్చంట్ ప్రభాకర్ రెడ్డి దాతృత్వంలో విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు ఇవ్వడం జరిగింది. జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మరియు కళాశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఉన్నత చదువులు చదివి సంఘంలో పేరు ప్రతిష్టలు ఇద్దరు దంపతులు మూఢ నమ్మకాలతో తమ పిల్లలను మళ్లీ పుడతారు అంటూ కొట్టి కిరాతకంగా చంపిన సంఘటన అత్యంత విచారకరమని, మూఢనమ్మకాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. నేడు ఒకేసారి 110ఉపగ్రహాలను కక్షలోకి పంపే కాలంలో మనం ఉంటే ఇంకా మూఢనమ్మకాలను ఆచరించడం సరి కాదన్నారు. జనవిజ్ఞాన వేదిక మూఢనమ్మకాల మీద పరీక్షలు నిర్వహిస్తూ మీలో చైతన్యాన్ని నింపుతూ రాబోయే భవిష్యత్ తరాలకి మీరు వారధిగా ఉండాలని మీ ద్వారా మీ చుట్టుపక్కల మూఢనమ్మకాలపై అవగాహన కల్పించి ఒక మంచి సమాజం నిర్మించేందుకు మీరంతా దోహదపడాలని కోరారు. మంచి సమాజం కోసంకష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకొని ఉన్నతమైనటువంటి ఆశయాలతో జీవిస్తూ మూఢనమ్మకాలు లేని సమాజం నిర్మించాలని జనవిజ్ఞాన వేదిక అభిలాష అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చెంచునారాయణ, మామదూరు రాధయ్య, ప్రభాకర్, బాలాజీ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# హైస్కూల్‌కు క్రీడా పరికరాలు అందజేసిన పూర్వ విద్యార్థులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని కావలి ఎడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలను ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జె.శ్రీనివాసులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేకూరాలని ప్రోత్సహించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు హై స్కూల్‌కు సుమారు 25వేల రూపాయల విలువ కలిగిన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ పూర్వ విద్యార్థులు మద్దూరి తిరుపతయ్య గోళ్ళ వెంకటేశ్వర్లు నాగినేని మస్తానయ్య ఆళ్ల వివేకానంద మన్నం మురళి, అయితావెంకటేశ్వర్లు, మనం మహేంద్ర, గోళ్ళ మల్లికార్జున, వల్లేటి మురళి, మండల నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు, సర్పంచ్ ముప్పూరి ధనమ్మ, ఎస్‌ఎంసి చైర్మన్ జల్లి పాండురంగారావు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే ఆదేశించి 24 గంటలు గడవకముందే..**

# భారీ మొత్తంలో చికెన్ వేస్ట్ లభ్యం



**అవినీతి రహిత పాలనకు అడుగడుగునా అడ్డంకులే..**


**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలో చికెన్ వేస్ట్ రవాణా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలు చేసి 24 గంటలు దాటకముందే వేస్ట్ మాఫియా రెచ్చిపోయింది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన చికెన్ వేస్ట్ మాఫియా వ్యక్తులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కొన్ని రోజులు గడువు నిచ్చి ఆ తర్వాత శాశ్వతంగా చికెన్ వేస్ట్ ఆపేయాలంటూ ఆదేశాలు ఇచ్చిన వారి తీరు మారడం లేదని పలువురు అంటున్నారు. అందులో భాగంగా గురువారం పెనుబల్లి గ్రామంలోని లేఅవుట్లో వేస్ట్‌ను మరో బండి లోనికి మారుస్తున్న సమయంలో బుడుదలో ఇరుక్కుపోయి స్థానికుల కంటపడడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చికెన్ వేస్ట్ వాహనాన్ని సీజ్ చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో ఫిషరీస్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇంకా చికెన్ వేస్ట్ వాహనాలు నియోజకవర్గంలో తిరుగుతున్నాయంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# పిల్లలకు చైల్డ్ మ్యారేజ్‌పై వంద రోజుల అవగాహన సదస్సు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 100 డేస్ అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ హేన సుజన ఆదేశాల మేరకు జడ్పీ హై స్కూల్ దర్గామిట్ట పొదలకూరు రోడ్ నెల్లూరు నందు నిర్వహించారు. పిల్లలకు చైల్డ్ మ్యారేజ్ గురించి హెల్ప్ లైన్ నెంబర్, 100, 112, 181, 1098, 182 గురించి, చిన్నపిల్లల మీద లైంగిక వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్‌ల గురించి అవగాహన, సఖి అందించే సేవల గురించి అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు ట్రాఫికింగ్ గురించి సెల్ఫ్ డిఫెన్స్ గురించి అవగాహన కల్పించారు. అలాగే బాలల పైన లైంగిక వేధింపులు జరిగినప్పుడు సైలెన్స్‌గా ఉండకుండా ముందుగా ఎవరికీ చెప్పాలి ఎలా అందులో నుంచి బయటపడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ నెల్లూరు సూపర్వైజర్ సుకన్య, సఖి సిబ్బంది కేస్ వర్కర్ శారద, మెడికల్ లీలావతి, అంగన్వాడి వర్కర్, స్కూల్ సిబ్బంది లావణ్య కవిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఐ యాక్ట్‌కు స్పందించని అధికారులు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో ఉన్నటువంటి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి సంబంధించిన పాల సేకరణ కేంద్రం పాల ఉత్పత్తిదారులు ఐదు సంవత్సరాల నుండి పాలు పోస్తున్న కూడా నాన్ నెంబర్లు గానే పాలు పోస్తున్నామని, మాకు ఎటువంటి మెంబర్షిప్ ఇవ్వలేదని, ఐదు సంవత్సరాల నుండి సొసైటీ ఎన్నికలు అసలు నిర్వహించడం లేదని, నిర్వహించినట్లు చూపిస్తున్నారని ఈ విషయంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ 2005 ద్వారా అర్జీ సమర్పించి రెండు నెలలు కావస్తున్నా అధికారుల్లో ఎటువంటి స్పందన లేదని ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి పాల ఉత్పత్తిదారులకు తగు న్యాయం చేయాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరువురు వెంకు రెడ్డి ముసలి శ్రీనివాసులు స్వర్ణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ సమస్యల**

# పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని కళ్యాణ మండపంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు రామ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజని కుమార్ పాల్గొని ప్రజల వద్ద నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. బుచ్చితోపాటు కోవూరు, సంగం, కొడవలూరు, ఇందుకూరుపేట డివిజనల్ నుంచి పలువురు పలు సమస్యలపై 9 అర్జీలు ఇచ్చారన్నారు. ఈ సమస్యల మీద అర్జీలు ఇచ్చిన వారికి నెలరోజుల్లో లోపల సమస్యను పరిష్కరించి రాతపూర్వకంగా వారికి తెలియజేస్తామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, బుచ్చి ఏడీఈ సతీష్, కోవూరు ఏడీఈ మధు సుధన్‌రెడ్డి, ఇందుకూరుపేట ఏడీఈ సురేంద్ర పలు మండలాల, ఏఈలు, జేఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

▸ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్‌చార్జ్ కె.సంజయ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రజలకు నిత్యవసర సరుకులు అందించినట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్‌చార్జ్ కే.సంజయ్ కుమార్ గురువారం తెలిపారు. నెల్లూరు జిల్లా డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పిలుపుమేరకు కొత్తూరు వద్ద నివసిస్తున్న కాలనీవాసులకు నిత్యవసర సరుకులు కొంతమేరకు అందజేశామని తెలిపారు. కురుస్తున్న వర్షాలు వల్ల, పనులు లేక, ఆహారం కూడా వండుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సంజయ్ కోరారు. జిల్లా అంతటా వరి పంట మునిగిపోయిందని, రవిచంద్ర గిరిజన కాలనీలోని ఇళ్లల్లోకి నీళ్లు వచ్చాయని, గోడలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని, సహాయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లా ఒంగోలులోనే సుజాతనగర్‌కి చెందిన నలుమూల నరసింహారెడ్డి, లేట్ కమల కుమారి దంపతుల కుమార్తె భార్గవి వివాహం గురువారం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కన్యల మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 16.5 అడుగులకు చేరిన నీటిమట్టం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం నీటిమట్టం 16.5 అడుగులకు చేరినట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి గురువారం తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైతట్టు ప్రాంతాల్లో దున్నపోతుల, పిల్లాపేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జలాశయంలోకి 833 క్యూసెక్కుల వరద ప్రవాహం జలాశయానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు.